సాక్షి గుంటూరు

ఆదివారం । 18 । ఫిబ్రవరి । 2024




దుర్గమ్మ సేవలో గోపీచంద్

ఇంద్రకీలాద్రి: హీరో గోపీచంద్ ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను శనివారం దర్శించుకున్నారు. తన సినిమా విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు చేయించారు.



భావనాఋషి కల్యాణ మహోత్సవాలు

తెనాలిటౌన్: భావనాఋషి స్వామివారి కల్యాణ మహోత్సవాలు వైభవంగా జరిగాయి. పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొన్నారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 517.30 అడుగుల వద్ద ఉంది. సాగర్ జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.

న్యూస్‌రీల్

ఎన్నికల విధుల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి

గుంటూరు వెస్ట్: రానున్న సార్వత్రిక ఎన్నికల విధులను సమర్థంగా నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ బృందాలకు నోడల్ అధికారులను నియమించామన్నారు. వారంతా ఎన్నికల నియమావళి, విధివిధానాలు తెలుసుకోవాలన్నారు. జనవరి 22 తర్వాత అందిన క్లెయిమ్స్‌ను ఈఆర్వోలు మూడు రోజుల్లోనే విచారణ పూర్తి చేయాలని, అలా పూర్తి చేయని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎన్నికల విధులు, నిబంధనలు, నియమావళి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, జీఎంసీ కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఆర్వో పెద్ది రోజా అధికారులు పాల్గొన్నారు.

పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

నరసరావుపేట ఈస్ట్: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఈనెల 29వ తేదీలోగా తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌ను ట్రెజరీ కార్యాలయంలో అందజేయాలని ఏటీఓ మౌలాలి, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మానం సుబ్బారావు, కార్యదర్శి సీసీ ఆదెయ్య శనివారం తెలిపారు. అలాగే పెన్షనర్ అసోసియేషన్ కార్యాలయంలో బయోమెట్రిక్, ఐరిష్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్ అందించవచ్చని తెలిపారు. నరసరావుపేట ట్రెజరీ కార్యాలయం పరిధిలో 3231మంది పెన్షనర్లు ఉండగా, ఇప్పటి వరకు 2511 మంది మాత్రమే లైఫ్ సర్టిఫికెట్లు అందజేశారని వివరించారు.

విజయకీలాద్రిపై హయగ్రీవ హోమం



తాడేపల్లిరూరల్: సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై 7వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం హయగ్రీవ హోమం నిర్వహించారు. జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు మాట్లాడుతూ త్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి పరిపూర్ణ మంగళాశాసనాలతో త్రిదండి దేవనాథరామానుజ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో సకల కార్యసిద్ధికి హయగ్రీవ హోమం, పూర్ణాహుతి నిర్వహించామని, కలియుగ ప్రత్యక్ష దైవం, విజయకీలాద్రి వాసుడైన వేంకటేశ్వరస్వామిని ఉదయం హనుమద్ వాహనంపై, సాయంత్రం హంస వాహనంపై ఊరేగించి భక్తులకు దర్శనం కల్పించామన్నారు.

21న తెలుగు పద్యాల పోటీలు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): విద్యార్థుల్లో తెలుగు భాషపై ఆసక్తి కలిగించేందుకు ఈ నెల 21న తమ కళాశాల తెలుగు విభాగం, ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం సంయుక్తంగా సిద్ధార్థ ఆడిటోరియంలో తెలుగు పద్యాల పోటీలు నిర్వహిస్తున్నాయని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో ఐదు నుంచి పదో తరగతి వరకు ఒక విభాగం, కళాశాల స్థాయిలో ఇంటర్మీడియెట్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాల విద్యార్థులు మరొక విభాగంగా పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రవేశ రుసుం లేదని, ఆ రోజు ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోటీలు జరుగుతాయని వివరించారు. ప్రాచీన పద్య, శతక కవులు రాసిన రెండు తెలుగు పద్యాలను ఆలపించి, వాటి భావాన్ని వివరించాలని తెలిపారు. ప్రతి పాఠశాల, కళాశాల నుంచి గరిష్ఠంగా ఐదుగురు పాల్గొనవచ్చని సూచించారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 20వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు 83748 65621 నంబరులో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

ఆదరించి అందలమెక్కించారు



కాసు బ్రహ్మానందరెడ్డి



కాసు వెంకటకృష్ణారెడ్డి



కొణిజేటి రోశయ్య



నేదురుమల్లి జనార్ధనరెడ్డి



మేకపాటి రాజమోహన్‌రెడ్డి



మోదుగుల వేణుగోపాలరెడ్డి



రాయపాటి సాంబశివరావు

ఇప్పటి వరకు బీసీలను ఓటు బ్యాంకుగానే వాడుకున్నాయి రాష్ట్రంలోని ప్రధాన రాజకీయపార్టీలు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలు అంటే బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదు బ్యాక్ బోన్ అని నిరూపించారు. బీసీలకు పలు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి అధికారం కట్టబెట్టారు. జనరల్ స్థానాలను సైతం బీసీలకు కేటాయించారు. తాజాగా జరగబోయే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీసీలకు అత్యధిక స్థానాలను కేటాయించి వారిపట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

వైఎస్సార్ సీపీలో బీసీలకు పెద్దపీట

- నరసరావుపేట ఎంపీ టికెట్ బీసీ వర్గాలకే
- సమన్వయకర్తగా ఇప్పటికే బాధ్యతలు చేపట్టిన పి అనిల్‌కుమార్ యాదవ్
- పల్నాడు జిల్లాలో బీసీ సంఘాల ఆనందోత్సాహాలు
- అత్యధిక మెజార్టీతో గెలిపించి కానుకగా ఇస్తామంటూ ప్రతిన

సాక్షి, నరసరావుపేట/సత్తెనపల్లి: నరసరావుపేట లోక్‌సభ చరిత్రలో ఇప్పటి వరకు బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఎంపీగా ఎన్నికవ్వలేదు. సుమారు నలభై దాకా బీసీ ఉప కులాలు ఉన్న పల్నాడు ప్రాంతంలో ఎప్పుడూ అగ్ర వర్ణాలకు చెందిన వారే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ ఒరవడిని మార్చి బీసీలకు ఈ ప్రాంతం నుంచి పార్లమెంట్‌లో స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా నరసరావుపేట పార్లమెంట్‌కు మాజీ మంత్రి పి అనిల్‌కుమార్ యాదవ్‌ను సమన్వయకర్తగా నియమించడంతో బీసీ సంఘాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి. దీంతో రాబోయే ఎన్నికల్లో బీసీలంతా సమష్టిగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గెలుపు కోసం పని చేస్తామని చెబుతున్నారు.

గతంలో గెలుపొందిన పార్లమెంట్ సభ్యులు	
1952	సి.రామయ్యచౌదరి
1967-76	మద్ది సుదర్శనం
1977-83	కాసు బ్రహ్మానందరెడ్డి
1984-89	కాటూరి నారాయణస్వామి
1989-95	కాసు వెంకటకృష్ణారెడ్డి
1996-98	కోట సైదయ్య
1998-99	కొణిజేటి రోశయ్య
1999-2004	నేదురుమల్లి జనార్ధనరెడ్డి
2004-2009	మేకపాటి రాజమోహనరెడ్డి
2009-2014	మోదుగుల వేణుగోపాలరెడ్డి
2014-2019	రాయపాటి సాంబశివరావు
2019-2024	లావు శ్రీకృష్ణదేవరాయలు

చరిత్రలో తొలిసారిగా....

1952 నుంచి 2019 వరకు 15సార్లు పార్లమెంట్ ఎన్నికలు జరిగినప్పటికీ ఏ రాజకీయపార్టీ కూడా బీసీలకు ప్రాతినిధ్యం కల్పించలేదు. ఇక్కడ నుంచి సి.రామయ్యచౌదరి, మద్ది సుదర్శనం, కాసు బ్రహ్మానందరెడ్డి, కాటూరి నారాయణస్వామి, కోట సైదయ్య, కాసు వెంకటకృష్ణారెడ్డి, కొణిజేటి రోశయ్య, నేదురుమల్లి జనార్దనరెడ్డి, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, రాయపాటి సాంబశివరావు లాంటి ఉద్దండులు ప్రాతినిధ్యం వహించారు. అలాంటి చారిత్రక నేపథ్యం ఉన్న నరసరావుపేట పార్లమెంటు స్థానాన్ని తొలిసారిగా బీసీలకు కేటాయించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని బీసీ సంఘాల నాయకులు చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో నరసరావుపేట పార్లమెంట్ నుంచి అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా అందిస్తామని సంబరాలు నిర్వహించారు. ఇటీవల నరసరావుపేటలో కార్యాలయం ప్రారంభోత్సవానికి పెద్ద ఎత్తున జనం తరలివచ్చి మద్దతు పలికారు.



అనిల్‌కుమార్ యాదవ్

గెలుపునకు సమష్టిగా కృషి చేస్తాం



నరసరావుపేట ఎంపీ సీటు బీసీలకు కేటాయించడం చాలా సంతోషం. నరసరావుపేట ఎంపీ అభ్యర్థితో పాటు ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపునకు సమష్టిగా కృషి చేస్తాం.

– రాజవరపు శివనాగేశ్వరరావు, న్యాయవాది, శాలివాహన సంఘనేత, సత్తెనపల్లి

రాజ్యాధికారం దిశగా బీసీలు



బీసీలకు రాజ్యాధికారం అందించే దిశగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు. రాష్ట్రంలోని బీసీలంతా సీఎంకు రుణపడి ఉంటారు. అన్నింటా బీసీలకు పెద్దపీట వేస్తున్నారు.

– ఎద్దులదొడ్డి కోటేశ్వరమ్మ, వాల్మీకి, బోయ కార్పొరేషన్ డైరెక్టర్, సత్తెనపల్లి

వడ్డెర సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ

రాష్ట్రంలో ఎన్నడూ వడ్డెర సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చిన దాఖలాలు లేవు, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ చంద్రగిరి ఏసురత్నంను శాసనమండలికి పంపారు. పల్నాడుకు చెందిన మరో బీసీ నేత జంగా కృష్ణమూర్తికి ఎమ్మెల్సీ ఇవ్వడంతోపాటు ప్రభుత్వ విప్‌గా సముచిత స్థానం కల్పించారు. గుంటూరు మార్కెట్ యార్డుకు చైర్మన్‌గా యాదవ సామాజిక వర్గానికి చెందిన నిమ్మకాయల రాజానారాయణకు అవకాశం కల్పించారు. స్థానిక సంస్థలు, పలు కార్పొరేషన్ల డైరెక్టర్ పదవులను బీసీలకు కేటాయించారు.

ఉమ్మడి జిల్లాలో సంక్షేమ వెల్లువ

జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా



గుంటూరు ఎడ్యుకేషన్: సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రతి ఇంటికీ లబ్ధి చేకూర్చారని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా పేర్కొన్నారు. శనివారం జెడ్పీ క్యాంపు కార్యాలయంలో హెనీ క్రిస్టినా మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్ సారథ్యంలో వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే తిరిగి విజయదుందుభి మోగిస్తుందని అన్నారు. నాలుగేళ్ల 10 నెలల కాలంలో ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 91 లక్షల మందికి రూ.30 వేల కోట్ల లబ్ధి చేకూరడం చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన విషయమన్నారు. అవినీతికి తావు లేకుండా డీబీటీ పద్ధతిలో లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమచేయడం ద్వారా సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వ పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేశారని అన్నారు. లక్షల మందికి మేలు చేసిన ప్రభుత్వం దేశంలోనే లేదని స్పష్టం చేశారు.

- మనబడి నాడు–నేడు మొదటి దశలో ఉమ్మడి జిల్లాలోని 1,183 పాఠశాలలను రూ.229 కోట్లతో ఆధునీకరించడంతోపాటు 77 పీహెచ్‌సీ భవనాలను ఆధునీకరించినట్లు వివరించారు.
- వరికెపూడిశెల ప్రాజెక్టుకు రూ.340 కోట్లతో పనులకు శంకుస్థాపన చేసిన సీఎం వైఎస్ జగన్ పల్నాడు, ప్రకాశం జిల్లాల్లోని 73 వేల ఎకరాల ఆయకట్టుతో పాటు బొల్లాపల్లి మండలానికి సాగు, తాగునీటి ఎద్దటి నివారణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.
- పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో 660 ఎకరాల భూమి సేకరించి రూ.1240 కోట్ల ఖర్చుతో జగనన్నకాలనీ అభివృద్ధి చేసి మూడు లక్షల మందికి ఇళ్లస్థలాలు అందించారని వివరించారు.
- గుంటూరు చానల్ విస్తరణకు ఆమోద ముద్ర వేసిన ప్రభుత్వం, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని 48 వేల ఎకరాల కొత్త ఆయకట్టును వినియోగంలోకి తెస్తోందని అన్నారు.

నైపుణ్యాలను వెలికితీస్తే అద్భుతాలు

- విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య
- హిందూ కళాశాలలో ఘనంగా ప్రారంభమైన గుంటూరు జిల్లా బాలోత్సవం

గుంటూరు ఎడ్యుకేషన్: సృజనాత్మక, నైపుణ్యాలను వెలికితీస్తే అద్భుతాలను సృష్టించగలరని విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య పేర్కొన్నారు. మార్కెట్ సెంటర్‌లోని హిందూ కళాశాలలో శనివారం గుంటూరు జిల్లా బాలోత్సవం-మూడో పిల్లల పండుగను ప్రారంభించారు. బాలోత్సవం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లావు రత్తయ్య మాట్లాడుతూ ఎవరైతే కొత్తగా ఆలోచిస్తారో వారే నిజమైన శక్తిదాయకులన్నారు. తమ విజ్ఞాన్ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి రెడ్ బస్ యాప్ కనుగొని రూ.2500 కోట్లు ఆర్జించే స్థాయికి ఎదిగాడని చెప్పారు. 21వ శతాబ్దంలో జ్ఞానాన్ని విస్తత స్థాయిలో వినియోగించగలవారే సమాజ గతిని మార్చగలరన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని సాధించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. చలపతి విద్యాసంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు మాట్లాడుతూ బాలోత్సవాల ద్వారా ఉన్నతంగా ఎదిగి తిరిగి బాలోత్సవాలలో అతిథులుగా రావాలని ఆకాంక్షించారు. కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సత్తుపల్లి పట్టణంలో 25 ఏళ్లపాటు వాసిరెడ్డి రమేష్ నిర్వహించిన బాలోత్సవాల స్ఫూర్తితో మూడేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా 40కి పైగా కేంద్రాల్లో విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత నైపుణ్యాలను వెలికి తీసేందుకు బాలోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

త్వరలో 100 కేంద్రాల్లో నిర్వహించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. రెండు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో పాఠశాల స్థాయి విద్యార్థులు తమ మేధస్సుకు పదునుపెట్టేలా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలోత్సవానికి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన విద్యార్థులు తమలోని ప్రతిభా నైపుణ్యాలకు పదును పెట్టారు. చిన్నారులను ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

వారి ప్రదర్శనకు కళా ప్రాంగణం ప్రేక్షకుల కరతాళధ్వనులతో మారుమ్రోగింది. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తి, అభ్యాస్ అకాడమీ సీఈవో డాక్టర్ బి.ఫణి పవన శాస్త్రి, పిన్నమనేని మురళీకృష్ణ, నూతలపాటి తిరుపతయ్య, డాక్టర్ ఎం.బోసుబాబు, డాక్టర్ కేవీఎస్ దుర్గాప్రసాద్, జీవీవీ సుబ్బారాయుడు, ప్రధానకార్యదర్శి బి.ప్రసాద్, వివిధ కార్యక్రమాల న్యాయ నిర్ణేతలు, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు అవార్డులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు



సెల్ఫీ తీసుకుంటున్న చిన్నారి కళాకారులు

ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళి పాటించాలి

- సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి
- సార్వత్రిక ఎన్నికలపై అవగాహన
- జిల్లా ఏఎస్పీ రమణమూర్తి



నగరంపాలెం: జిల్లా పరిధిలోని సమస్యాత్మకమైన గ్రామాల్లో నెలకొన్న పోలింగ్ కేంద్రాలను సంబంధిత సెక్టార్ల, పోలీస్‌స్టేషన్ల అధికారులు క్రమం తప్పకుండా సందర్శించాలని జిల్లా ఏఎస్పీ (పరిపాలన) జీవీ.రమణమూర్తి అన్నారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై పోలీస్ అధికారులు, సిబ్బందికి ఒక్క రోజు అవగాహన కార్యక్రమాన్ని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలోని హాల్‌లో నిర్వహించారు. జిల్లా ఏఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి ముఖ్యమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే యువతులు, మహిళలతో మర్యాదగా మెలగాలని సూచించారు. గతంలో జరిగిన ఎన్నికల్లో ఏదైనా పోలీస్‌స్టేషన్ పరిధిలో అల్లర్లు, గొడవలు, హింసాత్మక ఘటనలు ఏవైనా ఉన్నట్లైతే ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. మండలాలు, గ్రామాల్లో ఎన్నికల నియమాలపై అవగాహన సదస్సులు, సమావేశాలు, శాంతి కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. సమావేశంలో డీఎస్పీలు మహేష్ (పశ్చిమ), శ్రీనివాసరావు (డీసీఆర్‌బీ), ఎన్నికల నోడల్ అధికారులైన సీఐలు చంద్రశేఖర్, బిలాలుద్దీన్, ఏఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

మరొకరితో చనువుగా ఉంటోందని..

వివాహితను దారుణంగా హత్య చేసిన ప్రియుడు

తెనాలిరూరల్: తెనాలి పట్టణ గంగానమ్మపేటలోని భవనంవారి వీధిలో వివాహిత రామిశెట్టి అలేఖ్య(35) ఈ నెల 15వ తేదీన దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఆమెతో వివాహేతర సంబంధం ఉన్న ఆటో డ్రైవరే హత్యకు పాల్పడ్డాడని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. తనతోపాటు మరొకరితో చనువుగా ఉంటోందన్న కారణంతో ఆమెను హతమార్చాడని పోలీసుల విచారణలో వెల్లడైనట్టు విశ్వసనీయంగా తెలిసింది. అలేఖ్యకు బాలాజీరావుపేటకు చెందిన ఆటో డ్రైవర్ అన్నం శ్రీనివాసరావుతో కొంత కాలంగా వివాహేతర సంబంధం ఉన్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. వీరిరువురూ గతంలో ఒకసారి ఇంటి నుంచి వెళ్లిపోగా భర్త రమేష్ పోలీసులకు ఫిర్యాదు చేసి తిరిగి రప్పించుకున్నారు. ఈ క్రమంలో భార్యను హెచ్చరించి ఇక ఇటువంటి పనులు మానేయాలని భర్త ఆదేశించాడు. శ్రీనివాసరావు రమేష్‌పై దాడికి పాల్పడి తీవ్రంగా గాయపర్చాడు. దీనిపై బాధితుడు టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా హత్యాయత్నం కేసు నమోదైంది. త్వరలో కేసు విచారణకు రానుంది. కాగా ఒంటరిగా గదిలో ఉన్న అలేఖ్య వద్దకు వచ్చిన శ్రీనివాసరావు తెల్లవారుజాము వరకూ అక్కడే ఉన్నాడు. అనంతరం ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో ఆమెను హత్య చేసి పరారైనట్లు పోలీసులు నిర్ధారించుకున్నారు. శ్రీనివాసరావు సమీప బంధువైన బాలాజీరావుపేటకే చెందిన వ్యక్తితో అలేఖ్య చనువుగా ఉంటోంది. దీనికితోడు ఆ వ్యక్తి ఇటీవలి కాలంలో అలేఖ్య ఇంటి సమీపంలోని ఇంటిని అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. దీంతో వీరిద్దరి మధ్య చనువు మరింత పెరిగి తరచూ కలుస్తూ ఉన్నారు. ఈ విషయం శ్రీనివాసరావుకు తెలియడంతో ఆమెను అంతమొందించాలని నిర్ణయించుకున్నాడు. 14వ తేదీ అర్ధరాత్రి దాటాక అలేఖ్యతో మామూలుగా మాట్లాడుతున్నట్టే మాట్లాడాడు/మెసేజ్‌లు పెట్టాడు. ఆమె సూచించిన సమయానికి ఇంటికి వెళ్లాడు. సుమారు రెండు గంటలపాటు ఆమెతోనే గడిపి చివరకు తన వెంట తెచ్చుకున్న పదునైన వస్తువుతో గొంతు కోసి హతమార్చి పరారయ్యాడు. ప్రస్తుతం నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్టు తెలిసింది. ఒకటి రెండు రోజుల్లో అరెస్ట్ చూపే అవకాశం ఉంది.

బజరంగ్ ఆధ్వర్యంలో గుండె శస్త్ర చికిత్సలు


గుండె శస్త్ర చికిత్సలు చేయించుకున్నవారిని పరామర్శిస్తున్న అంబటి మురళీకృష్ణ

చేబ్రోలు: బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుండెకు శస్త్ర చికిత్సలు చేయించుకున్నవారిని శనివారం ఫౌండేషన్ అధినేత అంబటి మురళీకృష్ణ పరామర్శించి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. బజరంగ్ 'జగన్నామ సంక్షేమ సంగమం'లో భాగంగా ఇటీవల 'మీ గుండె పదిలం' కార్యక్రమంలో స్టంట్స్/సర్జరీలు నిర్ధారించగా బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడ్ స్టార్ హాస్పిటల్ విజయవాడలో నారాకోడూరుకు చెందిన దానబోయిన పెంచలయ్య, మునిపల్లెకు చెందిన తుపాకుల నాగేశ్వరరావులకు గుండె సర్జరీ జరిగింది. గోళ్లమూడిపాడుకు చెందిన ఖగ్గా మాణిక్యం స్టంట్ వేయించుకున్నారు. వీరిని బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ నారాకోడూరు, మునిపల్లె, గోళ్ళమూడిపాడు గ్రామాల్లోని ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. బజరంగ్ నేత్ర జ్యోతి కార్యక్రమంలో కళ్లజోళ్లు తీసుకున్న అనేకమంది గ్రామస్తులు అంబటి మురళీకృష్ణను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈఈఎంటీలో ప్రతిభ చాటిన విద్యార్థిని



ప్రత్తిపాడు: ఈఈఎంటీ ఆన్‌లైన్ మెరిట్ టెస్టులో ముట్లూరు హైస్కూల్ విద్యార్థిని ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈఈఎంటీ (ఎడ్యుకేషనల్ ఎంఫసీ మెరిట్ టెస్ట్) 2024 రాష్ట్రస్థాయి ఆన్‌లైన్ టెస్ట్‌ను ఈ నెల 8వ తేదీన నిర్వహించారు. గణితం, సైన్స్, సోషల్, మెంటల్ ఎబిలిటీలపై వంద మార్కులకు నిర్వహించిన పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి వట్టిచెరుకూరు మండలం ముట్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని నేలటూరి సుస్మితాచంద్ గుంటూరు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. శనివారం విజయవాడలో జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా సుస్మితాచంద్ షీల్డ్, సర్టిఫికెట్‌తో పాటు రూ.5వేలు నగదు బహుమతి అందుకుంది.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

గుంటూరు నగర పాలక సంస్థ

ఆర్.ఓ.సి.నెం.785720/2024/A2-II తేది. 16-02-2024.

టెండరు కం బహిరంగ వేలము నోటీసు

గుంటూరు నగర పాలక సంస్థకు చెందిన మార్కెట్లు, మరుగుదొడ్లు, సైకిల్ స్టాండ్లు, మొ॥ వాటికి ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు లీజు నిర్వహించుటకొరకు టెండరు కం బహిరంగ వేలం ది. 27-02-2024 న ఉదయం గం॥ 11.00ల నుండి 11.30 ల వరకు మునిసిపల్ కౌన్సిల్ హాల్ నందు సీల్డుటెండర్లు స్వీకరించబడును మరియు అదేరోజు గం.11.30ల నుండి బహిరంగ వేలం నిర్వహించబడును. బహిరంగవేలం పూర్తయిన తదుపరి [illegible] సీల్డు టెండర్లు తెరువబడును.

క్ర. నెం	ఐటం. నెం.	ఐటంలు	ధరావత్తు మొత్తము (రూ.)	సాల్వెన్సీ/ సెక్యూరిటీ డిపాజిట్లు(రూ.)	లీజు కాలము
1	1	ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా గల డా॥ కొళ్లి శారదా హోల్ సేల్ కూరగాయల మార్కెట్టులో రుసుము వసూలు చేసుకునే హక్కు	5,00,000/-	10,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
2	4	పిఠాపురం రోడ్డులో గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు.	1,00,000/-	2,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
3	5	వెస్ట్ లాక్ మార్కెట్ సెల్లార్ నందు సైకిల్ స్టాండు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు. (ప్రస్తుతము ఉపయోగించుచున్నారు)	2,00,000/-	4,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
4	6	పాల ఆసుపత్రి వద్ద గల కూరగాయల మార్కెట్ నందు రుసుము వసూలు చేసుకునే హక్కు	50,000/-	1,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
5	7	[illegible] మార్కెట్టు (అరండల్ పేట 1వ లైను) నందు రుసుము వసూలు చేసుకునే హక్కు.	10,000/	20,000/	01-04-2024 నుండి 31-03-2025 వరకు
6	9	తహసిల్దారు గుంటూరు వారి ఆఫీసు వద్ద గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	20,000/	40,000/	01-04-2024 నుండి 31-03-2025 వరకు
7	10	పాల ఆసుపత్రి వద్ద గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	10,000/	20,000/	01-04-2024 నుండి 31-03-2025 వరకు
8	11	నాజ్ సెంటర్ వద్ద గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	10,000/-	20,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
9	13	గాంధీ పార్కు నందు గల క్యాంటీన్ నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	50,000/-	1,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
10	19	నగరంలో [illegible] 6 ప్రదేశములలో రుసుము వసూలు చేసుకునే హక్కు. [illegible]	30,000/-	60,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
11	20	గాంధీ పార్కు వద్ద గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	1,00,000/-	2,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
12	21	[illegible] బజారు వద్ద గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	20,000/-	40,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
13	22	[illegible] వద్ద గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	20,000/-	40,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
14	23	యన్.టి.ఆర్. బస్టాండ్ వద్ద గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	50,000/-	1,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
15	24	డా॥ కొళ్లి శారద వెజిటబుల్ మార్కెట్ వద్ద గల మరుగుదొడ్లు నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు	50,000/-	1,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
16	25	గాంధీ పార్కు నందు [illegible] పార్కింగ్ నిర్వహించి రుసుము వసూలు చేసుకునే హక్కు. [illegible] వాహనములు మొదలగునవి	50,000/-	1,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
17	26	[illegible] మార్కెట్ [illegible] రుసుము వసూలు చేసుకునే హక్కు	1,00,000/-	2,00,000/-	01-04-2024 నుండి 31-03-2025 వరకు
18	27	రంజాన్ పండుగ సందర్భంగా రెడ్ ట్యాంక్ సమీపములో గల స్థలములో తాత్కాలిక లక్షణ ఫీజు వసూలు చేసుకునే హక్కు. (1) అయిటము నెం.1 40 అ X 108 అ = 480 చ. గజములు	25,000/-	50,000/-	2024 సం॥ రంజాన్ పండుగ దినములలో
19	27	రంజాన్ పండుగ సందర్భంగా రెడ్ ట్యాంక్ సమీపములో గల స్థలములో తాత్కాలిక లక్షణ ఫీజు వసూలు చేసుకునే హక్కు. (2) అయిటము నెం.2 77 అ X 49 అ = 419 చ. గజములు	25,000/-	50,000/-	2024 సం॥ రంజాన్ పండుగ దినములలో

ఇతర వివరములకు నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగము నందు కార్యాలయపు పనివేళల యందు ఎ 2 ని సంప్రదించవలెను.

సం/ కమీషనరు, గుంటూరు నగరపాలకసంస్థ

కెనరా బ్యాంక్ Canara Bank

గుంటూరు మెయిన్-II బ్రాంచ్, 24-2-87, చెన్నై ట్రంక్ రోడ్డు, హిందూ కాలేజ్ వెనుక, గుంటూరు-522003. ఫోన్: 9440905119

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్-II బ్రాంచ్‌కు దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్-II బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 27-03-2024న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన యావన్మంది విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ ఋణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 27-03-2024, ఉ॥ 10.30 గం.లకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్ / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్-II బ్రాంచ్ వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0013270 కు తేది: 26-03-2024, సా॥ 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

1. **ఋణగ్రహీత:** శ్రీ నల్లపాటి వీరాస్వామి, తండ్రి: నల్లపాటి బ్రహ్మయ్య, డి.నెం.8-7-43, 4/1, సెక్రటేరియట్... గుంటూరు-522001 మరియొక చిరునామా: శ్రీ నల్లపాటి వీరాస్వామి, తండ్రి: నల్లపాటి బ్రహ్మయ్య, డి.నెం. 24-3-63 & 24-3-64, ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్-3, జిఎస్ఎస్ ఎన్‌క్లేవ్, ఏదుగొండుల సందు, పట్నం బజారు, గుంటూరు-522003. **హామీదారు:** శ్రీ తోట రామకృష్ణ, తండ్రి: తోట సాంబశివరావు, డి.నెం. 25-8-6, ఆర్ అగ్రహారం, 2వ లైను, రామనామ క్షేత్రం దగ్గర, గుంటూరు-522004. **తేది.31.01.2024 నాటికి బకాయి మొత్తం: రూ.26,65,924/- +** తదుపరి వడ్డీ, ఇతర ఛార్జీలు.
   ఒకవేళ ఎన్‌కంబ్రెన్సులు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
   గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, ఆర్ అగ్రహారం, ఏదుగొండుల సందు, మున్సిపల్ పాత వార్డు నెం.16, ప్రస్తుత వార్డు నెం.21, బ్లాక్ నెం.5, టిఎస్ నెం.308 నందు 1933 చ॥అ॥లు మరియు టిఎస్ నెం. 307 నందు 1808 చ॥అ॥లు కలిపి మొత్తం 257 చ॥గ॥ల స్థలం, పాత మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.లు.31755 & 31756, క్రొత్త మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.లు.98088 & 98089, డోర్ నెం.లు. 24-3-63, 24-3-64. ఈ స్థలంలో నిర్మించిన జి.ఎస్.ఎస్ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్. హద్దులు: తూర్పు: అలమూరి రవిచంద్ర కుమార్ గారి ఆస్తి, మరల తూర్పు: అలమూరి రవిచంద్ర కుమార్ గారి ఆస్తి, దక్షిణం: అలమూరి రవిచంద్ర కుమార్ గారి ఆస్తి, మరల దక్షిణం: కొంతమేర రోడ్డు మరియు కొంతమేర రాయప్రోలు కొమరయ్య గారి ఆస్తి, పడమర: ఈ ఆస్తికి మరియు కోటిపల్లి హేమలతమ్మ ఆస్తికి మధ్యనున్న గోడ, ఉత్తరం: ఈ ఆస్తికి మరియు దాసరి సుబ్బరామ్మ ఆస్తికి మధ్యనున్న గోడ, మరల తూర్పు: ఈ ఆస్తికి మరియు దాసరి సుబ్బరామ్మ ఆస్తికి మధ్యనున్న గోడ, మరల ఉత్తరం: దాసరి రంగనాయకి గారి ఆస్తి. ఈ హద్దులతో 257 చ॥గ॥లు లేదా 214.87 చ॥మీ॥ల స్థలంలోని అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 18.33 చ॥గ॥లు లేదా 15.32 చ॥మీ॥ల స్థలంతో అందలి జి.ఎస్.ఎస్ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ రెండవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 650 చ॥అ॥లు కలిగిన ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్-3. హద్దులు: తూర్పు: ఎస్ఎఫ్-3 ఫ్లాట్‌కు మాత్రమే హక్కు ఉన్న వరండా & శూన్యాకాశం, దక్షిణం: ఉమ్మడి వరండా & లిఫ్ట్, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: శూన్యాకాశం. ఈ హద్దులతో అన్ని ఉమ్మడి హక్కులు, ఈజ్‌మెంటరీ హక్కులు, స్టిల్ట్ ఫ్లోర్‌లోని మోటార్ సైకిల్ పార్కింగ్ ఏరియా గలవు. టైటిల్ హోల్డర్ పేరు: నల్లపాటి వీరాస్వామి, తండ్రి: బ్రహ్మయ్య
   రిజర్వు ధర: రూ. 14,40,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,44,000/-
2. **ఋణగ్రహీత(లు):** మెస్సర్స్ ఆర్.ఎస్. నేచురల్ ఆయిల్స్ & ఫుడ్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ రంపతోటి రాజేష్, తండ్రి: శ్రీ ఆర్ నాగేశ్వరరావు, డోర్ నెం.8-22-20/2, సీతారామ్ నగర్, 3వ లైను, గుంటూరు-522001 మరియు 2వ చిరునామా: శ్రీ రంపతోటి రాజేష్, తండ్రి: శ్రీ ఆర్ నాగేశ్వరరావు, డోర్ నెం.15-14-100/సి, 6వ లైను, ఆర్‌టిసి కాలనీ, గుంటూరు-522001 మరియు 3వ చిరునామా: శ్రీ రంపతోటి రాజేష్, తండ్రి: నాగేశ్వర రావు, డోర్ నెం.14-121, అంగలకుదురు పోస్టు, దావవారిపాలెం, తెనాలి మండలం, గుంటూరు జిల్లా-522211 మరియు **హామీదారు:** శ్రీ రంపతోటి నాగేశ్వరరావు, తండ్రి: పోతురాజు, డోర్ నెం.15-14-100/సి, 6వ లైను, ఆర్‌టిసి కాలనీ, గుంటూరు-522001 మరియు 2వ చిరునామా: శ్రీ రంపతోటి నాగేశ్వరరావు, తండ్రి: పోతురాజు, డోర్ నెం.14-121, అంగలకుదురు పోస్టు, దావవారిపాలెం, తెనాలి మండలం, గుంటూరు జిల్లా-522211. **తేది. 31.01.2024 నాటికి బకాయి మొత్తం: రూ. 25,47,176/- +** తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
   ఒకవేళ ఎన్‌కంబ్రెన్సులు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
   గుంటూరు జిల్లా, క్రొత్త గుంటూరు మున్సిపల్ పరిధి, పెదకాకాని సబ్-డిస్ట్రిక్ట్, తక్కెళ్లపాడు గ్రామం, ఏపిఎస్ఆర్‌టిసి ఎస్‌సి & ఎస్‌టి ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, డి నెం.4, ప్లాట్ నెం.113 నందు 240 చ॥గ॥లు లేదా 200.66 చ॥మీ॥ల రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: 25 అ॥ల వెడల్పు రోడ్డు - 38.00 అ॥లు, దక్షిణం: కుల్సున్ బీబీ యొక్క ప్లాట్ నెం. 98 - 57.00 అ॥లు, పడమర: గోలి నరసింహారావు యొక్క ప్లాట్ నెం.97 - 38.0 అ॥లు, ఉత్తరం: అబ్దుల్ కయ్యుం యొక్క ప్లాట్ నెం.120 - 57.0 అ॥లు. ఆస్తి యజమాని/తనఖాదారు పేరు: శ్రీ రంపతోటి రాజేష్, తండ్రి: శ్రీ రంపతోటి నాగేశ్వరరావు.
   రిజర్వు ధర: రూ. 19,90,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,99,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్-II బ్రాంచ్, చీఫ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 9440905119. ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.

తేది: 15.02.2024, ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఇండియన్ బ్యాంక్ Indian Bank

BANKING THAT'S A TWICE AS GOOD

ఇండియన్ బ్యాంక్, పట్నంబజారు బ్రాంచి 22-3-5, మిల్క్ హాస్పిటల్ దగ్గర, చౌత్ర, గుంటూరు-520003, ఫోన్: 0863-2220779

APPENDIX-IV-A [See Provision to rule 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. శ్రీ కొమరవోలు [illegible], ఋణగ్రహీత [illegible] ఎ1 మెడికల్స్ (ఋణగ్రహీత & తనఖాదారు), డి.నెం. 22-17-807, 1వ లైను, [illegible], పాత గుంటూరు-522001. శ్రీ [illegible] (హామీదారు), తండ్రి: [illegible], డి.నెం.22-17-807, 1వ లైను, [illegible], పాత గుంటూరు-522001 ల వద్ద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, పట్నంబజారు బ్రాంచికి తనఖా/ఛార్జీ చేయబడిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, బకాయిపొమ్ము ది.17.11.2023 తేదీనాటికి రూ.41,88,008/- ([illegible]) [illegible] ఇండియన్ బ్యాంక్ (సెక్యూర్డ్ క్రెడిటార్) పట్నంబజారు బ్రాంచి యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని భౌతికంగా / నిర్మాణాత్మకంగా / లాంఛనముగా (ఏది వర్తిస్తే అది) స్వాధీనం చేసుకున్నారు మరియు సదరు ఆస్తిని ది.27.03.2024 తేదీన "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిన సెక్యూర్డ్ క్రెడిటార్ విక్రయించబడునని శ్రీ కొమలి సాంబశివరావు, ఋణగ్రహీత: మెస్సర్స్ ఎ1 మెడికల్స్ (ఋణగ్రహీత), శ్రీ [illegible] (హామీదారు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఇ-వేలం విధానం ద్వారా విక్రయించవలసిన వర్తించిన ఆస్తి యొక్క సవివర వివరాలు దిగువ పేర్కొనబడినవి:

ఆస్తి యొక్క వివరములు

గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ లిమిట్, గుంటూరు సిటీ, పాత గుంటూరు, [illegible], మునిసిపల్ వార్డు నెం.7, [illegible] వార్డు నెం.11, బ్లాక్ నెం.11, మునిసిపల్ పాత అసెస్‌మెంట్ నెం.28807-01, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.79670, పాత డోర్ నెం.16-15-18, ప్రస్తుత డోర్ నెం.16-15-31. టి.యస్.నెం. 678 నందు [illegible] TSA No-1815/2017-18G-3, F.L.R No-967/2017/T.S.I dated 15/2/2017 [illegible] మునిసిపల్ వార్డు నెం.7, బ్లాక్ నెం.11, టి.యస్.నెం.678/19 [illegible] అన్ని ఫిక్చర్స్ మరియు ఫిట్టింగ్స్‌తో కూడి యున్నది. **దీనికి హద్దులు: తూర్పు:** [illegible]; **దక్షిణం:** మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు [illegible]; **పడమర:** [illegible]; **ఉత్తరం:** [illegible].

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	[illegible]
రిజర్వుధర	రూ.75,72,000/-
బయానా మొత్తం	రూ.7,57,200/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.25,000/-
ఇ-వేలం యొక్క తేది మరియు సమయం	తేది: 27.03.2024, సమయము: ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB6837430914

[illegible] ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC లిమిటెడ్ వెబ్‌సైట్ (www.mstcecommerce.com) ను [illegible] MSTC హెల్ప్ డెస్క్ నెంబర్ 033-22901004 [illegible] ibapiop@mstcecommerce.com [illegible] ibapifin@mstcecommerce.com ను సంప్రదించండి.

ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఫొటోచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకోసం దయచేసి https://ibapi.in ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణలు కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నంబర్ 18001025026 మరియు 011-41106131 ను సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.com వెబ్‌సైట్లలో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబరును ఉపయోగించి [illegible] అవ్వడమైనది.

తేది: 16.02.2024, ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ నాగార్జున యూనివర్సిటీ ద్వారా B.A, B.Com, BBA, B.Lisc, M.A, M.Com, MSW, MA(Journalism), MA(HRM), M.Lisc. APలో Direct10th, Inter(All Groups). 7386406839, 7386706839

COACHING

■ లాంగ్ టర్మ్ కోచింగ్ ఫర్ EAPCET-2024 (AP & TS) అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. సంప్ర॥ శ్రీదివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/8, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

HOME TUTIONS

■ Suhass Tutions online & Home tutions available for all classes spoken hindi & spoken english also available. Cont: Vedha, M.A,B.Ed ✆8491984989

SPOKEN ENLGISH

■ దూరవిద్య&రెగ్యులర్ విద్య డైరెక్ట్ 10th-ఇంటర్, APOSS, డిగ్రీ - All groups, BTech, MTech, MBA, MCA, Ph.D. Eligible for all govt jobs. Pass guarantee ✆9381722706, 6305555429

REAL ESTATE

■ ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా, కాంట్రాక్ట్ పద్ధతిన ఇళ్ళు కట్టించి ఇవ్వబడును. స్పందనమాత ఎంటర్‌ప్రైజెస్, తక్కెళ్ళపాడు రోడ్డు, నల్లపాడు పోలీస్‌స్టేషన్ ఎదురు, గుంటూరు. ప్రొ॥ కె.సోమశేఖరరావు. 9885043899

■ రాజధాని రైతులకి కేటాయించిన కమర్షియల్/రెసిడెన్షియల్ ప్లాట్స్ అమరావతిరోడ్ CRDA అప్రూవల్ ప్లాట్స్ 11000 నుండి 15000 & కన్వర్షన్ ప్లాట్స్ 7500 మాత్రమే. ఫోన్: 9849098899

■ బాపట్ల, చీరాల, రామాపురం సముద్రం దగ్గర & బైపాస్‌కు ఆనుకొని వున్న ప్లాట్స్, పొలములు అమ్మకమునకు కలవు. సెంటు॥ 1,80,000-4,00,000/- నం॥ 9848296398, 9948586575

■ గుంటూరు, బెజవాడ, Hyd, మంగళగిరి, కాజా, పెదకాకాని, గోరంట్ల, లాం, GPR, జనచైతన్య, రామకృష్ణ, ఒటిటి, మెగాసిటీ, రాజధాని ప్లాట్స్, పొలాలు అ/కొ॥ స్పాట్ రిజిస్ట్రేషన్ 8639001165, 9849473838

■ గుంటూరుసిటీ గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెన్నెన్నో ప్లాట్స్ అ॥/కొ॥ జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 7382396677

FLAT FOR SALE

■ గుంటూరు శంకర్ విలాస్ సెంటర్ 3వలైను మెయిన్‌రోడ్డు కాస్ట్ 60లక్షలు (రన్నింగ్‌లో లేడీస్ హాస్టల్ ఉన్నది) క్యాష్ పార్టి వెంటనే కావలెను. 7989657769

■ గుంటూరు SVN కాలనీకి ఆనుకొని ఉన్న తారకరామానగర్ 3వలైను మెయిన్‌రోడ్‌లో పాయింట్ హోమ్స్ అపార్ట్‌మెంట్ నందు 3000 Sft. గల ఇండివిడ్యువల్ ఫ్లాట్స్ అమ్మబడును. 9246968855

■ గుంటూరు, కొత్తపేట నందు అన్ని సౌకర్యాలతో నూతనంగా నిర్మిస్తున్న తూర్పు పడమర ఫేసింగ్ గల 1365Sft ఫ్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9703888477, 7702325888

■ రెడీటు ఆక్యుపై గుజ్జనగుండ్ల డి-మార్ట్‌కి దగ్గర, పలకలూరు రోడ్డు, రత్నగిరి నగర్, 3వలైను, 2BHK(1180Sft) 5వ అంతస్తులో ఒక్క ఫ్లాట్ వెస్ట్ ఫేసింగ్‌లో ఉన్నది. ఫుల్ ఫినిష్ లగ్జరీ ఫ్లాట్, అంజనీమూర్తి ఆర్కేడ్. 9885043899

HOUSE FOR SALE

■ గుంటూరు సిటీ అమరావతిరోడ్ శివగంగ వ్యాలీ సమీపంలో 215చ॥గ॥ స్థలం డ్యూప్లెక్స్ లేక G+1 ఇండిపెండెంట్ హౌస్ 2500Sft నుండి చ॥అ॥ 6200/- గ్రౌండ్, మున్సిపల్, బ్యాంక్‌లోన్. 9849510021

■ రోజుకు 10వేలు ఆదాయం తెచ్చే గెస్ట్ హౌస్ లు, ఎక్కువ అద్దెలు వచ్చే క్రొత్త ఇళ్లు/అపార్ట్ మెంట్స్ అమ్మకం. సంప్రదించండి ✆ 93462 07177

LAND FOR SALE

■ బాపట్ల పటేల్‌నగర్, 1వలైను చివర హనుమంతరావు కాలనీ అర్బీప్రక్కన 5వబిట్ 6 1/2 సెంట్లు అమ్మబడును. సెంటు-7,50,000/- సంప్ర॥ 8500420251, 8500420252

■ 14AC Sandal Coconut Garden Near RJY Airport Nandrada 2) 7AC Mango garden Near Bhimvaram Sivadevuni Chikkala 3) 10 AC Near Kaza toll plaza Guntur. Ph: 9502724444

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్‌లు, పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

■ పాతబిల్డింగ్‌లు, రేకులషెడ్లు, పెంకుటిల్లు, పగలగొట్టి నేలమట్టం చేసి ఇవ్వబడును. పాత కలప కొనబడును. దర్వాజాడోర్‌లు, కిటికీడోర్‌లు టేకు లేదా మారుజాతి కలపతో తయారుచేసి ఇవ్వబడును. 8839394993

PLOT FOR SALE

■ రాజధాని అమరావతి రోడ్డులో/ఢిల్లీ పబ్లిక్ స్కూల్(లాం) ఎదురుగా/మరియు తాడికొండ × రోడ్స్ దగ్గరలో APCRDA అప్రూవ్ వెంచర్స్‌లో / ఓపెన్ ప్లాట్స్ కొరకు సంప్ర॥ 9701486824

■ గుంటూరు ARR-PH5 200Sft రోడ్ ఆనుకొని ఉన్న మా వెంచర్ నందు తూర్పు పడమర ఫేసింగ్ గల ఓపెన్ ప్లాట్లు అందుబాటుధరలో కలవు. గజం 6999/- 9700301248, 9393097999

■ గుంటూరు కిరారు నల్లపాడు నుండి చిలకలూరిపేట NH-16 హైవేకి 3కి॥ బైపాస్ రోడ్డులో (అంకిరెడ్డిపాలెం పంచాయతీ) 30సెంట్లు పంట పొలము అమ్మమునకు కలదు. 9390011971, 9396242802

■ రాజధాని అమరావతిలో నిడుముక్కల నందు శ్రీవారి బృందావనంలో CRDA ప్లాట్స్ కలవు. బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు. సంప్ర॥✆9030185393

■ అమరావతి ముఖ ద్వారమైన నత్తెనపల్లిలో రైల్వే గేట్ దగ్గర హైవే రోడ్ ఫేసింగ్ వెంచర్‌లో 2 & 3 సెంట్ల ప్లాట్ తక్కువ ధరలో 7416941975, 9848110359

■ వినుకొండ టౌన్ దగ్గరలో తారురోడ్డు ప్రక్కనే ఎర్రచందనం మొక్కలతో 30 అడుగుల రోడ్డు ఇచ్చిన ప్లాట్స్ సెంట్ కేవలం 75000 మాత్రమే. 9059440723

■ గుంటూరు విద్యానగర్ ఒకటవ లైన్ చివర సీతయ్య డొంకలో దక్షిణం పడమర రోడ్డుకి ఆనుకొని ఉన్న స్థలం అమ్మబడును. 456 Sq.yds. ఫోన్: 63058 74799

■ కొలతలు = 44x81= 396 గజాలు. గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్‌లో సెకండ్ ఫేస్ శ్రీరామ్ నగర్ తూర్పు ఫేస్ కలిగిన 396 గజాలు స్థలము అమ్మబడును. డైరెక్ట్ ఓనర్ కాంటాక్ట్: 94901 85765

■ అమరావతిరోడ్డు ఢిల్లీ పబ్లిక్‌స్కూల్(లాం) ఎదురు వేగంగా నిర్మాణము జరుగుచున్న విల్లాస్/ఓపెన్ ప్లాట్స్ వెంచర్‌లో E/W ఫేసింగ్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. 63097 63997

SITE FOR SALE

■ గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్ ఫేస్ 11లో ఇళ్లకి మధ్యలో మెయిన్ రోడ్ దగ్గరగా పడమర ఫేసింగ్ కలిగిన 146 గజాల (23.5x56) స్థలము అమ్మబడును. డైరెక్ట్ ఓనర్ కాంటాక్ట్: 63058 74799

TO-LET

■ బిల్డింగ్ స్కూల్‌కు బ్రాడీపేటలో స్కూల్ పెట్టుకొనుటకు అన్ని వసతులతో ఫైర్ సర్టిఫికెట్ కలిగిన 22,500Sftతో వున్న భవనము అద్దెకు కలదు. సంప్ర॥ 8885133899

■ అంకమ్మనగర్ మెయిన్‌రోడ్డు Opp: SP బంగ్లా వెంకటలక్ష్మి నిలయం గ్రౌండ్‌ఫ్లోర్ 4 గదులు పోర్షన్ ఫ్యామిలీకు, ఆఫీసుకు అద్దెకు గలదు. ఫోన్: 99591 25860

■ Sriya Homes, Flat No.102, 8th Lane, Syamala Nagar is Available for Rent. Expected Rent p.m is Rs. 13,000/- (Negotiable). Cont : 90521 81919, 90520 11919

■ నరసరావుపేటలో పల్నాడుసెంటర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో వెయ్యి గజాల కార్నర్ ప్లాట్ (NW రెండు వైపులా 50 అ. రోడ్డు)లో కొత్తగా నిర్మించిన రెండు గోడౌన్లు (ఒక్కొక్కటి 60 అ.పొడవు X 36 అ. వెడల్పు) అద్దెకు ఇవ్వబడును. ఫోన్ నెం: 9493740987 & 9848209771

LEASE

■ గుంటూరు పరిసర ప్రాంతాల్లో 4000 చ॥ అడుగులు గల భవనం విద్యాసంస్థ నిర్వహణ కోసం లీజుకు కావలెను. 8919555874, 8142431240

SERVICES

ALCOHOL

■ త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి త్రాగే వారికి తెలియకుండా మా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 8652899899

BUSINESS OFFER

■ అన్ని నగరాలు, జిల్లాలు, మండలాలు వారీగా మీ ఆఫీసు/ఇంటి వద్దే 'ఈ-కామర్స్ బిజినెస్ సెంటర్స్' నిర్వహించగల నైపుణ్యత, ఆర్థిక స్తోమత గల స్త్రీ/పు. 'బిజినెస్ అసోసియేట్స్' కావలెను! ప్రతినెల పేక్స్ & ఇన్ లిమిటెడ్ సంపాదన పొందండి. ఫోన్: 7981283808 / 7013209996

BOREWELLS

■ విజయబోర్‌వెల్స్ 4-1/2, 6-1/2, 7" & 8", అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. హరిహరమహల్ ఎదురుగా, LVR క్లబ్ ప్రక్కన, GNT. 9866222717, 9848183887

FOR SALE

■ Tejas Cuture-Boutique closing sale, We offer very less prices on Embroidery materials, Sarees, fabrics, Dupattas, Dresses & Stitchingmachines&maggams.9908420480

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 945 945 3338

KENNELS

■ అన్ని రకముల డాగ్స్‌కు ట్రైనింగ్ ఇవ్వబడును. మీ ఇంటికి వచ్చి డీ వార్మింగ్, వాక్సినేషన్ వేయబడును. డాగ్ ట్రైనర్, గుంటూరు. సంప్ర॥ 9390845877

OLD AGE HOME

■ తెనాలి, గుంటూరు నందు వృద్ధులకు, వితంతవులకు, ఫిజియోథెరపి హెల్త్‌కేర్‌తో కూడిన ఆశ్రమము కలదు. Cont: 8977365999, 8247347778

MARRIAGE SERVICES

వధువు కావలెను

■ మగ/28సం॥/డిగ్రీ/ITI/వ్యాపారము 5.8 ఎత్తు / కాపు / సొంత ఇల్లు కలిగిన వరునికి అందమైన వధువు కావలెను. సంప్ర॥ 8959008870, 9620613823

WANTED

■ మేల్ హాస్టల్ ఇన్‌ఛార్జ్‌లు కావలెను. వయస్సు 22+, అర్హత ఇంటర్, జీతము 10,000/- రూ॥లు ఇవ్వబడును. మరియు వసతి కల్పించబడును. మాస్టర్ మైండ్స్, 3/11, బ్రాడీపేట, గుంటూరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 9248733872

■ జీతం 12,000 - 15,000/- షాపులో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. 10th పాసై 28సం॥ దాటిన వారు అర్హులు. అడ్రస్ చిన్నారిలోకం, గుంటూరు. 6300435839

■ గుంటూరు కృష్ణమహల్ థియేటర్ ఎదురుగా గల శుభం రెసిడెన్సి లాడ్జి నందు మేనేజర్ మరియు క్లీనింగ్‌కు ఆడమనిషి కావలెను. లోకల్ వారు మాత్రమే. 7794948868

■ శ్రీరామ్ శివ పెళ్ళి పందిరిలో జాబ్ చేయుటకు లేడి కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అ॥ డిగ్రీ/B.Tech వయసుతో నిమిత్తం లేదు. 4వలైను, శ్రీనగర్, గుంటూరు. ఫోన్: 8328156316

■ యస్.బి డిజిటల్‌ఇండియా‌పైబి వారి యస్‌పి యాప్ & QR కోడ్స్‌ను ఇన్‌స్టాల్ చేయుటకు ప్రతి మం॥లో రిలేషన్‌షిప్ మేనేజర్లు కావలెను. జీ: 10k-30k, అ॥10th-డిగ్రీ(P/F), వ॥18సం॥పైన॥ సంప్ర॥ 9063782319

■ Wanted experience Tally Accountants & office boys for auditor office Guntur. 1 only residents of Guntur need apply contact: 9985268300, 8919254664

■ Part Time/Full Time Opperting Students, Employees, Retire persons, House wifes, All are eligible only serious people Cont: 8464846673

■ గుంటూరులో పచ్చళ్ళు, కారప్పొడులు, పిండి వంటలు తయారు చేయుటకు అనుభవం గల ఆడ వంట మనిషి కావలెను. వెజ్/నాన్ వెజ్ ✆8309819518

■ గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ పెట్రోల్‌బంక్‌లో పనిచేయుటకు మేనేజర్ కావలెను. పంప్ బాయ్స్ & గర్ల్స్ P/T, F/Tకలదు✆7799689889, 8074546302

■ Need machine operator(training will be provided) Any degree Age:18-30, Timings: 8.30-7.30 Sal Upto 11k. Cont: Pattabhi puram,. Cell : 8712126699

■ గుంటూరులోని హోటల్ గ్రాండ్ నాగార్జున నందు లేడీస్ రిసెప్షనిస్ట్ అర్హత: డిగ్రీ, వెయిటర్స్, రూమ్ బాయ్స్, కిచెన్‌మాస్టర్స్ కావలెను. బ్రాడీపేట, మెయిన్‌రోడ్డు, గుంటూరు. 8143695977

■ గుంటూరు సిటిలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డులు కావలెను. వయస్సు 45సం॥లోపు, ఆకర్షణీయమైన జీతం. సెల్ : 8179937267

■ గుంటూరులో ప్రముఖ ఫుడ్ ప్రొడక్ట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ నందు పనిచేయుటకు డ్రైవర్లు, పార్ట్ టైం డెలివరీ బాయ్స్, లైన్ సేల్స్ మేన్ కావలెను. 9032280008, 8142099909

■ గుంటూరు సిటిలో ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ఆఫీసు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన టెలికాలర్స్ కావలెను. గుంటూరు. 8096206457, 7995776828

■ MP సుదర్శనం & పన్స్ H.P పెట్రోలు బంకు నందు పనిచేయుటకు పంప్ బాయ్స్/గర్ల్స్ కావలెను. Opp: హిందూ కాలేజ్ సిగ్నల్ సర్కిల్, గుంటూరు. 8885008882

■ గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పనిచేయుటకు అనుభవమున్న డ్రైవర్ మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం+జీతం 20-25వేలు ✆ 8106719134 / 9346928964

■ Tally నందు అనుభవం కలిగిన అకౌంటెంట్ (ఫుల్‌టైం / పార్ట్‌టైం) కావలెను గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే. సెల్: 7842345687, 8712346578

■ గుంటూరులోని రియల్‌ఎస్టేట్ ఆఫీస్ నందు పనిచేయుటకు పురుషులు కావలెను. వ.35సం॥, ఆపైన లోకల్‌వారికి ప్రాధాన్యత. మంచిజీతం✆7093718555

■ Wanted Male Receptionist Male LabTechnician, ICU Staff, Male Pharmacist, Driver, Ayyammalu in Tenali. 08644-355799, 9666354489

■ గుంటూరులోని హాస్పిటల్లో పనిచేయుటకు GNM నర్సులు & మెడికల్ షాపులో కంప్యూటర్ నాలెడ్జి ఉన్న సేల్స్ గరల్స్ కావలెను. వసతి కలదు. 9440213994

■ గుంటూరు, లాలాపేట, ఫ్రూట్ మార్కెట్ వద్ద గల జ్యూయలరీ షోరూమ్ నందు పనిచేయుటకు యువతీ యువకులు కావలెను. వ.18-25సం॥✆7095946402, 7702472061

■ JH ఫ్యాషన్స్ రెడీమేడ్ షోరూంలో పనిచేయుటకు అసిస్టెంట్ మేనేజర్, సేల్స్ పర్సన్ (స్త్రీలు) కావలెను. అర్హతను బట్టి జీతం ఇవ్వబడును. Cont: JH ఫ్యాషన్స్ షోరూం, 1st లైన్, సాయి నాద్ కాలనీ, మహాత్మాగాంధీ ఇన్నర్‌రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు. 9493419944

■ గుంటూరు లోకల్‌లో పనిచేయుటకు హౌస్ కీపింగ్, సెక్యూరిటీగార్డ్స్, సూపర్‌వైజర్స్, ఆఫీస్ బాయ్స్ కావలెను. జీతం:10000-14000✆9100097782

■ గుంటూరు జిల్లా చేబ్రోలులో గల ఓ ప్రైవేటు పాఠశాలలో 6th-10th మ్యాథ్స్ (ఇంగ్లీష్ మీడియం) సబ్జెక్టు బోధించుటకు ఉపాధ్యాయులు కావలెను. 9642254839

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ ఫామ్ లాండ్స్ కంపెనీలో వర్క్ చేయుటకు డోర్ టు డోర్ మార్కెటింగ్ టీమ్స్, మార్కెటింగ్ టీమ్ లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 8328080880

■ EAMCET మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ, ఇంగ్లీషు, ఫ్యాకల్టీ కావలెను. ఆకర్షణీయమైన జీతం లోకల్ వారికి ప్రాధాన్యం. 2/2, బ్రాడీపేట, గుంటూరు. 9676123463

■ Target IIT Academy గుంటూరు లోని వేర్వేరు బ్రాంచెస్‌లో పనిచేయుటకు లేడీ నాన్ టీచింగ్ స్టాఫ్ కావలెను. అ॥ఇంటర్. సంప్ర॥✆7671875165

■ ప్రముఖ సంస్థ నందు గుంటూరులో పని చేయుటకు స్త్రీ/పురుషులు & లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: 7th-డిగ్రీ(P/F), వ॥ 18-35సం॥ జీతం॥ 12-30వేలు. 9494579248, 8801227266

■ Wanted Experienced Faculties/Trainers to teach MS Office, Tally, SAP, C Language, Java, Python, Autocad, 3DS Max, Revit, Spoken English. 9985943539

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 9177736926

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు ఎంప్లాయిస్ స్త్రీ పురుషులు కావలెను. జీతం 13500 - 25000 అర్హత : 10th-డిగ్రీ. 7095939563, 9550663111

■ గుంటూరు లోకల్ వారికి మాత్రమే మా సంస్థ నందు వర్క్ చేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. అ॥10th-డిగ్రీ, జీతం॥8000-10,000 + ఇన్సెంటివ్స్. సంప్ర॥ 9666053117, 8500486125

■ గుంటూరు సిటీ ప్రముఖ వాచ్‌షాపులో పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ గర్ల్స్ & బాయ్స్ కావలెను. సంప్ర॥ అరండల్‌పేట, 12వలైను, గుంటూరు ✆9966319743

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ మేనేజర్‌లు పంపుతూ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 95027 12418, 90306 12463

■ మార్టూరు బాపట్ల జిల్లా శ్రీశారద నికేతన్ పబ్లిక్ స్కూల్ (CBSE) నందు అనుభవం కలిగిన టీచర్స్ మాథమేటిక్స్ B.Sc, ఇంగ్లీష్ M.A. ఫిమేల్ వార్డెన్ (Any డిగ్రీ) నర్స్ B.Sc నర్సింగ్ కావలెను. ✆ 85001 44199

■ Luminious కంపెనీ Inverters & UPS సర్వీసింగ్ కొరకు ఫీల్డ్‌వర్క్ చేయుటకు ITI / Diploma/Electrical / Electronics అభ్యర్థులు కావలెను ✆ 94403 17317

■ మా అగ్రికల్చర్ ప్రాజెక్ట్ నందు పనిచేయుటకు జిల్లా కోఆర్డినేటర్స్ & మండల కోఆర్డినేటర్స్ M/F వెంటనే కావలెను. Q: ఇంటర్/డిగ్రీ. నం॥ ✆ 79892 55044. మెయిల్: ssmanpowerservices2024@gmail.com

■ Wanted Accountant in a Reputed spices company. Qly: Any Degree with Tally ERP 9 Exp: 2 yrs, Guntur. Cell : 98481 05745. Mail.: Shanker.divyaspices@gmail.com

■ బాలాజీ గ్రూప్స్, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ.జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 63010 53690, 92814 52843

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డ్రైవర్స్-3, హెల్పర్స్-5, 30సం.లోపు జీ:18 - 25,000 డ్యూటీ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులు, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ : 18K. Ph: 9160900024, 9640400073

■ సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ / పురుషులు / నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 20000/- వరకు ఇవ్వబడును. HYD. ఫోన్: 8019117633, 6302532832

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520

■ మెకానిక్ ఫీల్డ్‌లో అనుభవం ఉన్నవారు / అనుభవం లేని కొత్త ITI / Diploma అభ్యర్థులు ఒక ప్రముఖ ఎయిర్ కంప్రెసర్స్ కంపెనీకి కావలెను. సంప్ర. ✆ 98481 13083, mail : coastguru@gmail.com

ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.